క్లుప్తంగా

సోమేశ్వర ఆలయానికి నాగాభరణం బహూకరణ


నాగాభరణం అందజేస్తున్న దాతలు

నేరేడుచర్ల : మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ పరిధిలో గల సోమేశ్వర దేవాలయానికి పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన నెలమారు శ్రీనివాస్‌రెడ్డి సోదరులు సోమవారం నాగాభరణం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసశాస్త్రి, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సోములు, సైదులు, బాలమణి, వెంకట్, రాములు, భాస్కర్, చంద్రయ్య, సీతాలు తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామంలో సోమవారం గ్రంథాలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి.హనుమారెడ్డి, ఉపాధ్యక్షుడిగా దాసరి కరుణాకర్, కార్యదర్శిగా బత్తుల జోజప్ప, కోశాధికారిగా కుంటిగొర్ల సైదులు, సభ్యులుగా పి.నరసింహారెడ్డి, కొత్తపల్లి శివ, రేపాల రవికుమార్, గాలి గురుసాయి, దొంగల నాగవేణు, కటికర్ల సాయి, పోతుల గోపిలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

రేపు పీఏసీఎస్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం

మఠంపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో ఈనెల 3న మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బాబునాయక్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా పథకం అమలుపై సంఘ సభ్యుల అభిప్రాయ సేకరణ కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని వారు కోరారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ అందజేత


కంప్యూటర్ అందజేస్తున్న ఎస్‌బీఐ మేనేజర్లు

అనంతగిరి : మండలంలోని గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎస్‌బీఐ తరపున రూ.50వేల విలువ గల కంప్యూటర్, స్కానర్, ప్రింటర్‌లను సోమవారం కోదాడలోని ఎస్‌బీఐ బ్రాంచ్‌ల మేనేజర్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎస్‌బీహెచ్ బ్యాంకు ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తల్లాడ శ్రీనివాస్, ఎస్‌బీఐ మేనేజర్లు సందీప్‌కుమార్, వీరస్వామి, కారేలాల్ పటేల్, పల్లవి, ఏపీసీ చైర్మన్ జల్లా అరుణ, వంకాయలపాటి రమేష్, ఉపాధ్యాయులు, అశోక్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, ఉపేందర్, విజయ్‌కుమార్, వెంకటరత్నం, రఫీ, యల్లయ్య, వేణుగోపాల్‌రావు, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మైక్రోస్కోప్ అందజేత


మైక్రోస్కోప్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి : పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు ఎం.సువర్ణ అన్నారు. గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల 2003- 2004 బ్యాచ్ విద్యార్థులు మైక్రోస్కోప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.నర్సిరెడ్డి, సీహెచ్.శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌ఆర్ ఫండ్ వినియోగంపై విచారణ జరపాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం పరిధిలోని అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ సీఎస్‌ఆర్ ఫండ్ వినియోగంపై విచారణ జరపాలని అదే గ్రామానికి చెందిన వి.నరేందర్‌రెడ్డి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ టి.సురేందర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ వారు సీఎస్‌ఆర్ నిధులు వినియోగంలో ప్రతి ఏటా తప్పుడు ఖర్చులు చూపిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ధృవపత్రాలు జత చేసి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

వైద్యులు.. దైవ సమానులు


నేరేడుచర్ల : వైద్యాధికారులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు


నేరేడుచర్ల : డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్‌ను సన్మానిస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

హుజూర్‌నగర్‌రూరల్ : వైద్యులు దైవ సమానులని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ పుష్పలత, బస్తీ దవాఖానా డాక్టర్లు కళ్యాణి, వాణిలను ఘనంగా సన్మానించి మాట్లాడారు. కమ్యూనిటీ హెల్త్ అధికారిణి పద్మ, సూపర్‌వైజర్ పద్మ, ఆరోగ్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, రమేష్, జ్యోతి, వాణి సంతోషి, ప్రశాంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నాగిని, సౌమిత్రి, సీతామహాలక్ష్మి, శృతి, ధర్మతేజ, సాయిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ రోగుల ప్రాణాలను కాపాడే ప్రాణదాతలు వైద్యులని అన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, జోనల్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గున్‌రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి ఎస్‌కే యూసుఫ్, సత్యనారాయణ, సూర్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రావు, విశ్వనాథ్, వైద్య సిబ్బంది శ్రీనివాస్, ఖాదర్, హరిసాగర్, సౌమ్య ఉన్నారు.

వైద్యాధికారికి సన్మానం

గరిడేపల్లి : మండల కేంద్రంలో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నరేష్‌ను వాసవీ క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్, వనితా క్లబ్ అధ్యక్షురాలు పాలిశెట్టి ధనలక్ష్మిలు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు మానవరూపంలో ఉన్న భగవంతులతో సమానమని తెలిపారు.

వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల : పట్టణంలో డాక్టర్, చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవాన్ని సోమవారం నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు పున్నా నాగిని, స్వప్న, చార్టెడ్ అకౌంటెండ్ సాయివినితలను శాలువాలతో సత్కరించారు. అనంతరం వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాస్, కోశాధికారి జూలూరు అశోక్, వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, సోమప్ప ఆలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు, ఆర్యవైశ్య మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు గోళ్ల సుధాకర్, శ్రీనివాస్‌రావు, నటరాజ్ ఉన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

హుజూర్‌నగర్ : పట్టణంలో సోమవారం డాక్టర్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాగరాజు, వెంకీ, శ్రీను, గోపి పాల్గొన్నారు.


గరిడేపల్లి : వైద్యాధికారిని సన్మానిస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు


హుజూర్‌నగర్‌రూరల్ : డాక్టర్ పుష్పలతను సన్మానిస్తున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

రైతు భరోసా అమలుపై ప్రజాభిప్రాయ సేకరణ


నేరేడుచర్ల : మాట్లాడుతున్న ఏడీఏ సంధ్యారాణి

నేరేడుచర్ల : పది ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలని రైతులు తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు ఏడీఏ సంధ్యారాణి తెలిపారు. సోమవారం నేరేడుచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా అమలుపై మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ సభ్యులు, రైతులల అభిప్రాయాలు సేకరించారు. అనంతరం ఏడీఏ మాట్లాడుతూ.. రైతులు, సహకార సంఘాల సభ్యుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని ఆమె తెలిపారు. సమావేశంలో సహకార సంఘం వైస్ చైర్మన్ కొప్పుల రాంరెడ్డి, డైరెక్టర్లు నూకల వెంకట్‌రెడ్డి, కట్టా సత్యనారాయణరెడ్డి, దేవులపల్లి శంకరాచారి, చందమళ్ల వెంకన్న, ఏఈ జావిద్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్రకళ, సహకార సంఘం జూనియర్ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, ఏఈఓ నాగరాజు, సీఈఓ శ్రీనివాస్, తాటికొండ రామచంద్రారెడ్డి, సంకలమద్ది వెంకట్‌రెడ్డి, రైతులు ఫ్రాన్సిస్, పోరెడ్డి బుచ్చిరెడ్డి, పోరెడ్డి బాల్‌రెడ్డి, పోరెడ్డి అమృతారెడ్డి, రావిరాల శ్రీను, సరికొండ సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, యడవెల్లి నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం నుంచి మంజూరైన పాఠ్యపుస్తకాలను సోమవారం ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పిచ్చిరెడ్డి, కర్నాటి శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించకుంటే ఆందోళన చేపడతాం

మఠంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు, యూనిఫాం అందజేసి వారి సర్వీస్‌లను రెగ్యులరైజ్ చేయకుంటే ఆందోళన చేస్తామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రస్మియా అన్నారు. సోమవారం మండలంలోని భీల్యానాయక్‌తండాలో నిర్వహించిన భీల్యానాయక్ తండా, బాడవాతండా, యాతవాకిళ్ల, హనుమంతుల గూడెం, కామంచికుంటతండా గ్రామ పంచాయతీల కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అజ్మీరాశంకర్, కార్యదర్శి అంజనపల్లి అనిల్, ఉపాధ్యక్షుడిగా దరావత్ బూరీ, సహాయ కార్యదర్శిగా నేనావత్ దుర్గాబాయి, సభ్యులుగా వెంకటమ్మ, ఈదమ్మ, బాబు, సైదులు, ప్రేమ్‌కుమార్, నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు మోతీలాల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర


ఆలయానికి ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలో సోమవారం గంగమ్మ జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గంగమ్మ ఆలయానికి గంపలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, ఆలయ పూజారులు పుట్టపాక లింగయ్య, పుట్టపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

మేళ్లచెరువు : మండలంలోని రామాపురం గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును ఎంపీపీ కొట్టె పద్మసైదేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, స్థానికులు రంగిశెట్టి సైదయ్య, వెంకయ్య, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

హుజూర్‌నగర్ : ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో ఆర్‌డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, అంగవైకల్యం చెందితే రూ.10 లక్షలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, సహాయ కార్యదర్శి జడ వెంకన్న, నాయకులు ఎ.పున్నయ్య, ఎస్.పాపిరెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి రూ.లక్ష విరాళం


విరాళం అందజేస్తున్న అప్పారెడ్డి

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండరామ స్వామి ఆలయ ఆవరణలో ఆలయానికి అనుబంధంగా చేపట్టనున్న కల్యాణ మండపం నిర్మాణానికి కాగితరామచంద్రాపురంనకు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు అలుగుబెల్లి అప్పారెడ్డి తన తల్లి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం లక్ష పదకొండు వేల నూట పదహారు రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండా వెంకన్న, బోనగిరి ఉపేందర్, దివ్వెల శ్రీనివాసరావు, వందనపు దయాకర్ పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ ఆలయ వార్షికోత్సవం


ఆలయానికి బోనాలతో వెళ్తున్న మహిళలు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గంగమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని యాదవ కులస్తులు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, అమ్మవారికి శ్రీసూక్త విధానంగా అభిషేకం, పంచామృతాభిషేకం, అర్చన, విశేష పుష్పాలంకరణ, నీరాజనం, మంత్రపుష్పం, తదుపరి అమ్మవారికి పెద్దగొల్ల సారగొల్ల బోనం చెల్లింపు నిర్వహించారు. తదనంతరం యాదవ కులస్తులు గంగమ్మకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రాయప్రోలు భద్రయ్య శర్మ, శ్రీరామయ్యశర్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

హుజూర్‌నగర్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 69వ వార్షికోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులకు బ్యాంక్ డిప్యూటీ మేనేజర్‌లు ఉద్దంసింగ్, వినోద్‌లు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్‌షిప్ కోసం ఉచిత ఎకౌంట్లు తెరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అబ్దుల్ లతీఫ్, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం


వీధిలో నిలిచిన వర్షపు నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న జగన్నాథపురం గ్రామస్తులు

మునగాల : మండలంలోని జగన్నాథపురంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి వానొస్తే మురుగు నీరు, వర్షపునీరు వీధుల్లో నిలుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై సోమవారం గ్రామంలోని పలువురు గ్రామస్తులు ప్రధాన వీధిలో చేరిన వర్షపు నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జగన్నాథపురం నుంచి రేపాల గ్రామానికి వెళ్లే మార్గంలో సెంటర్‌తో పాటు బొడ్రాయి, పీర్ల సావడి, జెండా సెట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా తయారైందన్నారు. దోమల వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. అధికారులు వీధులను పరిశీలించి నీరు నిల్వకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ సదర్‌సాబ్ షేక్ సైదా, కమిటీ సభ్యులు షేక్ లతీబ్, షేక్ నాగుల్‌మీరా, నబిసాహెబ్, షేక్ రంజాన్, సైదా, షేక్ ఖాదర్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు చేపట్టాలి

గరిడేపల్లి : మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం నుంచి గరిడేపల్లి ప్రధాన రహదారి వరకు రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ కోరారు. సోమవారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం రోడ్డును ఆయన పరిశీలించి మాట్లాడారు. జిలకర పెంటయ్య, పిండం సోమయ్య, గుర్రం నర్సిరెడ్డి, సంద్ర బాలయ్య, కోటయ్య, పందిరి రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై సిబ్బందికి అవగాహన ఉండాలి

నేరేడుచర్ల : దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన కొత్త చట్టాలపై పోలీసు సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతీయ న్యాయ సంహిత 2023 చట్టం ప్రకారం 60 ఏళ్లు దాటిన మహిళ లేదా పురుషులను నేరారోపణలపై అరెస్ట్ చేయాల్సి వస్తే డీఎస్పీ అనుమతితో అరెస్ట్ చేయాలన్నారు. నేరం జరిగిన వెంటనే పంచనామా, ఫిర్యాదుదారుడి వాంగ్మూలం తీసుకోవాలన్నారు. 7 ఏళ్లు పైబడి శిక్ష పడే కేసులో ఖచ్చితమైన ఆడియో, వీడియో రికార్డులను నమోదు చేయాలన్నారు. ప్రజా వేదికల ద్వారా ప్రజలందరికీ కొత్త చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అబ్దుల్ లతీఫ్, పీఈటీ జనార్దన్‌రెడ్డి, నాయకులు వీర్లపాటి భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు కోదాడ, హుజూర్‌నగర్‌లో మంత్రి పర్యటన

హుజూర్‌నగర్ : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఈనెల 3న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటిస్తారని పీఆర్‌ఓ వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పద్మావతితో కలిసి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని, పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. 3వ తేదీన ఉదయం 10 గంటలకు కోదాడలోని మున్సిపాలిటీ మీటింగ్ హాల్‌లో కోదాడలో రూ.8 కోట్లతో మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం, రూ.6 కోట్లతో కోదాడ టౌన్ హాల్ నిర్మాణం, రూ.50 లక్షలతో ఖమ్మం ఎక్స్ రోడ్ జంక్షన్ అభివృద్ధి, రూ.1.1 కోట్లతో ముఖద్వారాలు, రూ.4.4 కోట్లతో చెర్వుకట్ట బజార్ నుంచి అనంతగిరి రోడ్డు వరకు మేజర్ ఔట్‌పాల్ డ్రెయిన్ నిర్మాణం, అదనపు ఔట్ సోర్సింగ్ శానిటరీ సిబ్బంది ప్రస్తుత స్థితిపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. 11 గంటలకు కోదాడలో ముస్లిం కమ్యూనిటీ హాల్ స్థల పరిశీలన, 12 గంటలకు అనంతగిరిలో తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ భవనాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు హుజూర్‌నగర్‌లో రామస్వామి గుట్ట వద్ద క్రిస్టియన్ శ్మశాన వాటిక పనుల పరిశీలన, 2 గంటలకు మేళ్లచెరువులో రూ.1.5 కోట్లతో ముస్లిం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, 2.30 గంటలకు రూ.55 లక్షలతో మేళ్లచెరువు శివాలయ రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. 3.30 గంటలకు చింతలపాలెంలో తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ భవనాలకు శంకుస్థాపన చేస్తారని, సాయంత్రం 4.30 గంటలకు హుజూర్‌నగర్‌లో మినీ స్టేడియం స్థల పరిశీలన, 5 గంటలకు హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో టీయూఎఫ్‌ఐడీసీ పనులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. 6 గంటలకు పాలకవీడులో తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన, 7 గంటలకు నేరేడుచర్ల మున్సిపాలిటీలో టీయూఎఫ్‌ఐడీసీ పనులపై సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలం పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు

అనంతగిరి : మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలాన్ని కోదాడ ఆర్డీఓ సూర్యానారాయణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. సర్వే నెం 1470లో గల స్థలాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్, పోలీస్ స్టేషన్ కార్యాలయ భవనాలకు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, తహసీల్దార్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, బుర్ర నర్సింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, కొండపల్లి వాసు, వేనేపల్లి వెంకటేశ్వరరావు, మట్టపల్లి రామకోటయ్య, కొండయ్య, ఈదుల కృష్ణయ్య, రాజీవ్‌నాయక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు సన్మానం


సన్మానం పొందిన డప్పు కళాకారుల బృందం

గరిడేపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 136వ శతాధిక కవి సమ్మేళనంలో ప్రదర్శన ఇచ్చిన గరిడేపల్లి మండలానికి చెందిన సతీష్ డప్పు కళాబృందం సభ్యులను సోమవారం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. డప్పు కళా బృందం లీడర్ సతీష్, కల్పన, స్వరూప, నాగమణి, సుజాత, అపర్ణ, రాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం


మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : మోదీ ప్రభుత్వం న్యాయ వ్యవస్థలో తీసుకువచ్చిన మూడు చట్టాలను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య అన్నారు. న్యాయ వ్యవస్థలో అమలు చేసిన మూడు చట్టాలను వ్యతిరేకిస్తూ సోమవారం నేరేడుచర్లలో జడ్చర్ల- కోదాడ రహదారిపై మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. ప్రజల స్వేచ్ఛను హరించే విధంగా కొత్త చట్టాలను తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రమల్ల శ్రీను, లక్ష్మి, శ్యామల, హుస్సేన్, కరుణాకర్, భిక్షం, కోటయ్య, దేవయ్య, అనంద్, లచ్చమ్మ, లక్ష్మమ్మ, దుర్గమ్మ, రంగయ్య, దేవయ్య తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి


హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీ

చిలుకూరు : ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా సోమవారం చిలుకూరు మండల కేంద్రంలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఇబ్రహీం, టీఏ ప్రవంతి, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటికో మొక్క నాటాలి

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ ప్రజలు బాధ్యతగా ఇంటికో మొక్కను పెంచాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని వేపలసింగారంలో ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డితో కలిసి గ్రామ ప్రజలకు మొక్కలు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ, ఎంపీటీసీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గిరిజాకుమారి, ఆదినారాయణరెడ్డి, జయరాజు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


మునగాల : ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రుడు


మోతె : ఆర్థికసాయం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

మునగాల : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన కారు డ్రైవరు తూముల శ్రీను కుటుంబానికి తనతో పాటు 1998లో పదవ తరగతి చదవిన స్నేహితులు సోమవారం రూ.40వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొట్టె నరేష్‌యాదవ్, సుందరి సతీష్, మోదుగు నాగిరెడ్డి, ముసుకుల నాగిరెడ్డి, అనంతోజు శ్రీలత, మోదుగు కవిత, నర్రా నాగమణి, షేక్ రహీం, మాధవగూడెం సరస్వతి, నాగమణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి..

మోతె : మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మంద ఉపేందర్ ట్రాక్టర్ ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు తోటి భవన నిర్మాణ కార్మికులు రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు సైదులు, సీఐటీయూ మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, గట్టు శ్రీకాంత్, నర్ల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు పులువురి శుభాకాంక్షలు


కోదాడరూరల్ : డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పీఏసీఎస్ చైర్మన్లు


గరిడేపల్లి : పుష్పగుచ్ఛం ఇస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ

కోదాడరూరల్ : డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాస్‌రెడ్డిని కోదాడ పరిధిలోని పీఏసీఎస్ చైర్మన్లు సోమవారం నల్లగొండలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పీఏసీఎస్‌ల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, చిమిర్యాల చైర్మన్ కొత్త రఘుపతి, కాపుగల్లు చైర్మన్ నంబూరి సూర్యం, ఎర్రవరం చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, డీసీసీబీ డైరెక్టర్లు కొండా సైదయ్య, కందరబోయిన వీరస్వామి ఉన్నారు.

శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన రాయినిగూడెం చైర్మన్

గరిడేపల్లి : డీసీసీబీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కుంభం శ్రీనివాస్‌రెడ్డిని గరిడేపల్లి మండలం రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ సోమవారం నల్లగొండలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల కష్టాలు తెలిసిన శ్రీనివాసరెడ్డి చైర్మన్ కావటంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.